నేటి మ్యాచ్
ఇంగ్లండ్
X
నెదర్లాండ్స్
మ. 2.00 నుంచి
వేదిక: పుణె

మ్యాక్స్‌ధీర

అజేయ డబుల్ సెంచరీతో వీరవిహారం

ఒంటిచేత్తో ఆసీస్‌కు అద్భుత విజయం
ప్రపంచకప్ సెమీఫైనల్లోకి కంగారూలు

వాంఖడే స్టేడియంలో చరిత్రాత్మక సందర్భం | అఫ్గానిస్థాన్ గెలుపు ఆశలపై నీళ్లు

1
వన్డేల్లో ఏడు లేదా అంతకంటే తక్కువ స్థానంలో పరుగుల పరంగా మ్యాక్స్‌వెల్, కమిన్స్ భాగస్వామ్యం(202★) టాప్‌లో నిలిచింది.

3
ఓవరాల్‌గా వన్డే ప్రపంచకప్‌లో గప్టిల్(237★), గేల్(215) తర్వాత ఎక్కువ స్కోరు చేసిన మూడో బ్యాటర్‌గా మ్యాక్స్‌వెల్ (201★) నిలిచాడు.

మ్యాక్స్‌వెల్ (201*)

సుదీర్ఘ క్రికెట్ చరిత్రలో మరుపురాని సన్నివేశం. ఇప్పటి వరకు ఎన్నో చిరస్మరణీయ సందర్భాలు మన కండ్ల ముందు కదలాడాయి. కానీ ఇలాంటి పోరాటం ఎప్పుడు చూసి ఉండం. వాంఖడే స్టేడియం వేదికగా అఫ్గానిస్థాన్‌తో జరిగిన పోరులో ఆస్ట్రేలియా హార్డ్‌హిట్టర్ మ్యాక్స్‌వెల్ అసమాన పోరాటం అభిమానులను కట్టిపడేసింది. పోరాడితే పోయేదేమి లేదు అన్నట్లు గెలుపుపై ఆశలు అడుగంటిన వేళ మ్యాక్స్‌వెల్ కసిగా పోరాడిన తీరు క్రికెట్ ప్రపంచం కలకాలం గుర్తుంచుకుంటుంది. ఓవైపు గాయం శరీరాన్ని కుంగదీస్తున్నా.. నొప్పిని భరిస్తూ సరిహద్దుల్లో సైనికుడిలా కాబూలీలకు ఎదురొడ్డి పోరాడిన మ్యాక్స్‌వెల్ డబుల్ సెంచరీ పోరాటం నభూతో నభవిష్యత్. సహచరులు ఒక్కొక్కరిగా నిష్క్రమిస్తున్నా.. వెన్నుచూపని ధీరత్వంతో తన దేశానికి చిరస్మరణీయ విజయాన్ని కట్టబెట్టాడు. అప్పటి వరకు గెలుపు ఆశలు పెట్టుకున్న అఫ్గానిస్థాన్‌ను మ్యాక్స్‌వెల్ కండ్లు చెదిరే బౌండరీలతో సునామీలా ముంచెత్తాడు.

ముంబై: ఆస్ట్రేలియా-అఫ్గానిస్థాన్ ప్రపంచకప్ పోరును అసలు ఏమని వర్ణించగలం. ఆఖరి వరకు విజయం కోసం మ్యాక్స్‌వెల్ సాగించిన దండయాత్ర మెగాటోర్నీకే హైలెట్‌గా నిలిచింది. మంగళవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ఆసీస్ 3 వికెట్ల తేడాతో అఫ్గాన్‌పై చరిత్రాత్మక విజయం సాధించింది. తద్వారా భారత్, దక్షిణాఫ్రికా తర్వాత ఆసీస్ సెమీఫైనల్ బెర్తు దక్కించుకుంది. అఫ్గాన్ నిర్దేశించిన 292 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 46.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 293 పరుగులు చేసింది. డాషింగ్ బ్యాటర్ మ్యాక్స్‌వెల్(128 బంతుల్లో 201 నాటౌట్, 21ఫోర్లు, 10 సిక్స్‌లు) ఒకే ఒక్కడిలా ఒంటరి పోరాటంతో మ్యాచ్‌ను గెలిపించాడు. ఓ వైపు అఫ్గాన్ బౌలర్ల ధాటికి ఒక దశలో 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన జట్టును మ్యాక్స్‌వెల్ గెలుపు ఒడ్డుకు చేర్చాడు. నవీన్‌వుల్, అజ్మతుల్లా, రషీద్‌ఖాన్ రెండేసి వికెట్లు తీశారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 50 ఓవర్లలో 291/5 స్కోరు చేసింది. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్(143 బంతుల్లో 129 నాటౌట్, 8ఫోర్లు, 3 సిక్స్‌లు) సూపర్ సెంచరీతో కదంతొక్కగా, ఆఖర్లో రషీద్‌ఖాన్(18 బంతుల్లో 35 నాటౌట్, 2ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించాడు. అజేయ డబుల్ సెంచరీతో జట్టును గెలిపించిన మ్యాక్స్‌వెల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఆసీస్..ఈ నెల 11న బంగ్లాదేశ్‌తో తలపడుతుంది.

మాక్స్‌వెల్ మిరాకిల్:
అద్భుతాలు అప్పుడప్పుడు జరుగుతాయి. అలాంటి చూసేందుకు మనకు అదృష్టం ఉండాలి. మంగళవారం అఫ్గానిస్థాన్, ఆసీస్ మ్యాచ్ చూసిన వారికి ఇదే అనిపించవచ్చు. ఎందుకంటే ఇప్పుడిప్పుడే క్రికెట్‌లో నిలకడైన విజయాలతో మేటి జట్లకు దీటైన పోటీనిస్తున్న అఫ్గన్..ఆసీస్‌కు ఝుల కిచ్చే ప్రయత్నం చేసింది. కానీ అది సాధ్యపడలేదు. దాదాపు ఓడించినంత పనిచేసిన కాబూలీలు...ఆసీస్‌ను కంగారెత్తించారు. నిర్దేశించిన 292 పరుగుల లక్ష్యఛేదనలో ఆసీస్ టాపార్డర్ పేక మేడను తలపించింది. హెడ్, ఇంగ్లిస్ సున్నాలు చుట్టగా, వార్నర్(18), మిచెల్ మార్ష్(24), లబుషేన్(14), స్టాయినిస్(6) బ్యాటర్లందరూ స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. 90 పరుగులకే సగం బ్యాటర్లు పెవిలియన్‌లో ఉన్నారు. కండ్ల ముందు చూస్తే కొండంత లక్ష్యం. కానీ ఇక్కడే మ్యాక్స్‌వెల్ తన విలువేంటో ఘనంగా చాటిచెప్పాడు. తనను అసాధారణ క్రికెటర్ అని ఎందుకు అంటారో చేతల్లో చూపించాడు. కెప్టెన్ కమిన్స్(68 బంతుల్లో 12 నాటౌట్, ఫోర్)ను అండగా చేసుకుంటూ మ్యాక్స్‌వెల్..అఫ్గాన్‌పై ధ్వంసరచన చేశాడు. మూడు సార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న మ్యాక్స్‌వెల్ పోరాటానికి ప్రతీరూపంగా నిలిచాడు. ఓవైపు గాయం వేధిస్తున్నా..జట్టును గెలిపించడమే లక్ష్యంగా మ్యాక్స్‌వెల్ బ్యాటింగ్ కొనసాగించాడు. బంతి బంతికి నరకం కండ్ల ముందు కనిపిస్తున్నా.. మ్యాక్స్‌వెల్ మొండిగా పోరాడాడు. అఫ్గన్ బౌలర్లు ఎన్ని రకాలుగా ఔట్ చేసేందుకు ప్రయత్నించినా విఫలం కాగా, మ్యాక్స్‌వెల్ కొట్టిన బౌండరీలకు వాంఖడే స్టేడియం హోరెత్తిపోయింది. ఈ క్రమంలో ఆసీస్ తరపున వన్డేల్లో డబుల్ సెంచరీ చేసిన తొలి బ్యాటర్‌గా అరుదైన రికార్డు సొంతం చేసుకున్నాడు.

గాయంతో బాధపడుతున్న మ్యాక్స్‌వెల్

1
ఆస్ట్రేలియా తరపున వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన బ్యాటర్‌గా మ్యాక్స్‌వెల్(201★) నిలిచాడు. వాట్సన్ (185★) రికార్డు చెరిగిపోయింది.

వన్డేల్లో లక్ష్యఛేదనలో అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు మ్యాక్స్‌వెల్ పేరిట నమోదైంది. ఫఖర్ జమాన్(193) రికార్డు రెండో స్థానానికి పడిపోయింది.

సంక్షిప్త స్కోర్లు

అఫ్గానిస్థాన్: 50 ఓవర్లలో 291/5(ఇబ్రహీం 129 నాటౌట్, రషీద్‌ఖాన్ 35 నాటౌట్, హాజిల్‌వుడ్ 2/39, మ్యాక్స్‌వెల్ 1/55),
ఆస్ట్రేలియా: 46.5 ఓవర్లలో 293/7(మ్యాక్స్‌వెల్ 201 నాటౌట్, మార్ష్ 24, రషీద్‌ఖాన్ 2/44, నవీన్‌వుల్ హక్ 2/47)

ప్రపంచ కప్ పాయింట్ల పట్టిక

దే	ఆ	గె	ఓ	ర.రే.	పా
భారత్ ✓	8	8	0	+2.45	16
దక్షిణాఫ్రికా ✓	8	6	2	+1.37	12
ఆస్ట్రేలియా ✓	8	6	2	+0.86	12
న్యూజిలాండ్	8	4	4	+0.39	8
పాకిస్థాన్	8	4	4	+0.03	8
అఫ్గానిస్థాన్	8	4	4	-0.33	8
బంగ్లాదేశ్ X	8	2	6	-1.14	4
శ్రీలంక X	8	2	6	-1.16	4
నెదర్లాండ్స్	7	2	5	-1.39	4
ఇంగ్లండ్ X	7	1	6	-1.50	2

నోట్: దే: దేశం, ఆ: ఆడినవి, గె: గెలిచినవి, ఓ: ఓడినవి, ర: రన్‌రేట్, పా: పాయింట్స్

షాగున్ శర్మ

షాగున్ శర్మ పసిడి జోరు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరుగుతున్న స్పోర్ట్స్ ఫర్ ఆల్ స్విమ్మింగ్ చాంపియన్‌షిప్‌లో ఏడేండ్ల షాగున్‌శర్మ ఐదు పసిడి పతకాలతో మెరిసింది. మంగళవారం జరిగిన బాలికల అండర్-8 50మీటర్ల బటర్‌ఫ్లై, 50మీ, బ్యాక్‌స్ట్రోక్, బ్రెస్ట్‌స్ట్రోక్, ఫ్రీస్టయిల్, 200మీటర్ల ఈవెంట్లలో షాగున్ పసిడి పతకాలు సొంతం చేసుకుంది. నాలుగేండ్ల ప్రాయంలోనే స్విమ్మింగ్ మొదలుపెట్టిన షాగున్ సంచలనాలు సృష్టిస్తున్నది.

విజేత స్వియాటెక్

కాన్‌కన్(మెక్సికో) : డబ్ల్యుటీఏ ఫైనల్స్ టెన్నిస్ టోర్నీలో ఇగా స్వియాటెక్ టైటిల్ దక్కించుకుంది. ఫైనల్లో స్వియాటెక్ 6-1, 6-0తో జెస్సికా పెగులాపై గెలుపొందడమేగాక, రెండు నెలల తరువాత తిరిగి టాప్ ర్యాంక్‌ను కైవసం చేసుకుంది. 22 ఏళ్ల స్వియాటెక్ మ్యాచ్ ఆద్యంతం ఆధిపత్యం ప్రదర్శించి తనకెదురు లేదని నిరూపించుకుంది. టోర్నీలో ఆడిన అయిదు మ్యాచ్‌లలో గెలుపొందిన స్వియాటెక్ ఒక్క సెట్‌నుకూడా ప్రత్యర్థులకు కోల్పోలేదు. 2022 ఏప్రిల్‌లో తొలిసారి నంబర్‌వన్ ర్యాంక్‌ను సాధించిన స్వియాటెక్ గత సెప్టెంబర్‌లో దానిని కోల్పోయింది. ఈ టైటిల్‌తో తిరిగి టాప్ ర్యాంక్‌ను కైవసం చేసుకుంది.

72198 21111 | BAJAJ FINANCE LTD | BAJAJ SECURE

Authorised Dealers For Bajaj Auto Ltd.: Bahadurpura SRI VINAYAKA BAJAJ 9393745666 • Begumpet SRI VINAYAKA BAJAJ 9390459666 • Chandanagar VARUN BAJAJ 8297544420 • Dilsukhnagar SRI VINAYAKA BAJAJ 9391770116 • ECIL SELECT AUTOMOBILES 8008104461 • NAMPALLY SRI VINAYAKA BAJAJ 9642488833 • Ibrahimpatnam MGB BAJAJ 8978865566 • Habsiguda SELECT BAJAJ 8008104400 • Hydernagar JNTU SELECT AUTOMOBILES 9154202284 • Kachiguda SRI VINAYAKA BAJAJ 9030303180 • Sachiva VVC Motorcycle 8143880900, 9154311770 • Kondapur VARUN BAJAJ 8297544408 • Kukatpally Y Jun SELECT AUTOMOBILES 9154202288 • LB Nagar SRI VINAYAKA BAJAJ 9948222455 • RC Puram VARUN BAJAJ 8297544405 • RP Road DECCAN BAJAJ 9948684427 • Thirumalgiri SELECT AUTOMOBILES 8008104466 • Tolichowki ABHINANDAN BAJAJ 8008803761 • Uppal SELECT BAJAJ 8008100966. **Authorised Service Centre:** ALWAL 9441739486, AMBERPET 9133425299, ANAND BAGH 8008104445, ATTAPUR 8008803763, BALAPUR 9949256471, BALANAGAR 9246115556, BN REDDY COLONY 9985652503, BOODJPAL 8008104449, CHANDRAYANGUTTA 9885647892, Chaguna 9440104103, DIWAL'N'ROAD 9849300124, GAJWEL 9848347349, GHATKESAR 7032141444,HAYATH NAGAR 9010115299, IBRAHIMPATNAM 9912299916, IDPL COLONY 9246260803, Ishapur 6309910598, Kesara 9948260156, LUNGER HOUSE 9885562687, MADHAPUR 9581291777, MALAKPET 9000228558, MALKAJGIRI 8008104445, MEDAK 9292603222, MEDCHAL 9440442588, MEERPET 9949523333, METTUGUDA 9000040373, MOOSAPET 9989192111, MUSHEERABAD 8106599998 , NAGARAM 8801212199, Narayankhed 9000110040, NARSAPUR 9440033366, NARSINGI 8297544402, PARGI 8297544414,*RAMAYAMPET 9848444434, Rampally 9912228337, SADASIVPET 9848877161, SAINIKPURI 5652040129 , SANGAREDDY 8297544409, SHAMSHABAD 9100793093 , SHANKARPALLY 9949012253, Shapur 9246260801, SIDDIPET 9133309850 , Somajiguda 9848295965, SURARAM 9848295965, TANDUR 8297544418, TEMPLE ALWAL 9000065318, THUMKUNTA 9985731111, VIKARABAD 8297544413, Yousufguda 9949949112, ZAHEERABAD 8297544426, KARMANGHAT 9908836782, Mankunda ABHINANDAN BAJAJ 9100988102, Toopran VVC Motorcycle 9154311773 • Gandimaisamma VVC Motorcycle 9154311772, Nallagandla Varun Motors 9581429111, JOGIPET, SRI SAI SAGHAMESWARA MOTORS 9676210406

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.